# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 04 | అక్టోబర్ | 2023 | పేజీలు : 11




# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రారంభం

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**





5లో

# ప్రతి ఓటరు తమ ఓటుహక్కును పరిశీలన చేసుకోవాలి

**– పరిశీలకురాలు బాలమాయా దేవి**

**– నియోజకవర్గాల వారిగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై సమీక్ష**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 03 (మనంప్రతినిధి) :** ప్రతి ఓటరు తమ ఓటుహక్కును పరిశీలన చేసుకోవాలని ఓటరు జాబితా పరిశీలకురాలు బాలమాయా దేవి తెలిపారు . మంగళవారం బడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గాల వారిగా ఓటరు జాబితాలో మార్పులు , చేర్పులు , తొలగింపులు , నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు . జిల్లాలో 1092 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు భద్రాచలంలో 2 , కొత్తగూడెం ఒక నూతన పోలింగ్ కేంద్రాలుకు ఏర్పాటుకు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు . 1950 కంట్రోల్ రూముకు , ఎన్టీఆర్ఎస్ పోర్టల్కు ఓటరు నమోదు , ఎపిక్ కార్డులు జారీ ప్రక్రియపై 155 పిర్యాదులు రాగా వాటన్నింటిని పరిష్కరించినట్లు చెప్పారు . నూతన ఓటరు నమోదుకు 2016 నుండి 2020 వరకు 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు చెప్పారు . అలాగే ఐసిడిఎస్ , ఇంటర్మీడియట్ , కళ్యాణలక్ష్మి , షాదిముభారక్ ద్వారా లబ్దిపొందిన జాబితాను లక్ష్యంగా చేసుకుని ఓటు నమోదుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు . అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో కొండకోనల్లో జీవిస్తున్న కొండరెడ్ల కుటుంబాలకు 692 మందికి నూతనంగా ఓటుహక్కు కల్పించడం పట్ల అలాగే 18-19 సంవత్సరాల యువతీ , యువకులు నూతనంగా ఓటుహక్కుకు నమోదు కావడం పట్ల తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకను ప్రత్యేకంగా అభినందించారు . జిల్లాలో మొత్తం 945094 మంది ఓటర్లున్నారని , వారిలో 461315 మంది పురుషులు , 483741 మంది మహిళలు , 38 మంది 2లో..

## మహిళల సొంతింటి కల
# నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే

**– ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**– ఆడబిడ్డల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత**

**– 587 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వులు పంపిణీ**



**సత్తుపల్లి, అక్టోబర్ 03(మనం న్యూస్):** గృహలక్ష్మి అనే పేరుతో మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు వారి పేరుతో సొంత ఇంటి మంజూరు పత్రాన్ని ఇచ్చి సహాయంగా 3 లక్షల రూపాయలు వారి అకౌంట్లో జమ చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలో లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన గృహలక్ష్మి ఉత్తరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ , గత ప్రభుత్వాల హయాంలో ఇండ్ల నిర్మాణాల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని, పథకం తప్పుదారి పట్టే విధంగా మధ్యలో దళారులు వ్యవహరించారన్నారు. 9 యేళ్ళ కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ వంటి గొప్ప పథకాలను చేపట్టిందన్నారు. మరో అడుగు ముందు వేసి గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి మహిళల పేరుతో మంజూరు పత్రాన్ని అందించి పేదింటి మహిళలను గృహలక్ష్మిగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఏ కార్యక్రమాన్నైనా అమలుపరిచే సత్తా ఉన్న గొప్ప నాయకుడు 2లో..

# నిగ్గదీస్తే దాడి చేస్తారా....!

– పోలీసులా..? గులాబీ కార్యకర్తలా..??

–కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై దాడి హేయం

–ఘటనకు మంత్రి పువ్వాడ పూర్తి బాధ్యత వహించాలి

– విచారణ జరిపించి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలి

– తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, అక్టోబర్ 3(మనం బ్యూరో) :** వైఎస్సార్ కాలనీలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించలేదని నిలదీసిన వారిపై మంత్రి పువ్వాడ అనుచరులు, పోలీసులు దాడి చేయడాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖండించారు. జాబితాలో ఉన్న కొంతమంది అర్హుల పేర్లను మాయం చేశారని ఆరోపిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్, కొంతమంది దళిత, గిరిజన మహిళలు, యువకులు, స్థానికులు మంత్రి అజయ్ ని నిగ్గదీస్తే వారి పై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పోలీసులు గులాబీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నిరసనకారులపై దాడి 2లో..



## కొమరం సమ్మక్క పార్థివదేహానికి నివాళులర్పించిన రేగా కాంతారావు



**కరకగూడెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** కరకగూడెం మండలం కోర్నివెల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం సత్యనారాయణ అమ్మ, కొమరం సమ్మక్క( 80) సంవత్సరాలు అనారోగ్యం తో భాధపడుతూ తెల్లవారు జామున మృతి చెందడం తో విషయం తెలుసుకోని వారి నివాసనికి చేరుకొని ఫార్థివాదేహానికి నివాళులు హార్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ప్రధాన కార్యదర్శి బుడగం రాము ఎంపిపి రేగా కాళికా నాయకులు రేగా సత్యనారాయణ వాసి రెడ్డి నేతాజీ చందా హరికృష్ణ కాటుక జ్వలా వేణు గుమ్మడి వెల్లి ప్రసాద్ దిలీప్ సందీప్ రెడ్డి చిట్టీమల్ల ప్రవీణ్ ఆదమ్ వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పండ్ చెక్కు అందజేత



**కరకగూడెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** ఎంపీపీ రేగా కాళికా అధ్యక్షులు రావుల సోమయ్య చేతుల మీదుగా తుమ్మల గూడెం గ్రామానికి చెందిన మరే నరసింహారావుకి 12000/- రూపాయల విలువ గల చెక్కును అందజేయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్టి సెల్ అధ్యక్షులు రాజబాబు బిసి సెల్ అధ్యక్షులు మొగలి పువ్వు సురేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిట్ట ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ మరే కృష్ణ,సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టీమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో పాఠశాలకు వస్తున్న ఉపాధ్యాయుడు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలేం గ్రామ పంచాయతీ లో గల గొమ్మూరు కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ మోడల్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సోడే భద్రయ్య ప్రతిరోజు మద్యం సేవించి స్కూల్ కి వస్తు న్నారు. అదే స్కూల్లో మద్యం మత్తులో సోయి లేకుండా పడిపోవడం వల్ల అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఉపాధ్యాయుడు ప్రవర్తన వల్ల విద్యార్థులు స్కూల్ కి వెళ్లడానికి నిరాకరిస్తున్నారు.గ్రామస్తులు స్థానికులు ప్రిన్సిపాల్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇతనిపై ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే తమ పిల్లల భవిష్యత్తు ఎమౌంతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఉపాద్యాయుడు ప్రవర్తన పై తగు చర్యలు తీసుకొవాలని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## 5 శాతం ఐఆర్ పెంపు పై నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ఆళ్లపల్లి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను సంప్రదించ కుండా ఏకపక్షంగా 5 శాతం ఐఆర్ ప్రకటించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి యు.ఎస్.పి.సి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అతి తక్కువ ఐ ఆర్ ప్రకటించడం సరికాదని 20 శాతం ఐ ఆర్ ప్రకటిస్తే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు రావలసిన 3డీఏలు వెంటనే విడుదల చేయాలని, గత పిఆర్సి అరీర్స్, జిపిఎఫ్, టీఎస్ జి ఐ ఎల్ ఐ, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి నాయకులు జోగు రాంబాబు, ఇస్లావత్ హతిరామ్, బావ్ సింగ్, బిక్షమయ్య, నాగేంద్రబాబు, శంకర్, నరేష్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ బాబూలాల్ శాంతారావు నాగేశ్వరరావు మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హరిప్రియ శంఖుస్థాపన



**గార్ల అక్టోబర్ 3(మనం న్యూస్):-** మండల పరిధిలోని ముల్కనూరు దుబ్బగూడం గార్ల పూమ్య తండా మర్రిగూడెం పీక్లీ తండా పలు గ్రామపంచాయతీలలో నాలుగు కోట్ల పద్నాలుగు లక్షలకు సంబంధించినటువంటి సిసి రోడ్లు బిటి రోడ్లను మంగళ వారంనాడు స్థానిక ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ శంఖుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను పాదయాత్ర చేసిన సమయంలో మండల కేంద్రం నుండి సుమారు 7 కిలోమీటర్లు బిటి రోడ్డును సుమారు 7 గ్రామాలలో రహదారి సౌకర్యం లేక ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలపడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి మూడు కోట్ల 14 లక్షల తో బీటీ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండలంలో పలుచోట్ల నెలకొన్న పోడు పట్టాల సమస్యలను పరిష్కరించి పూర్తిస్థాయిలో పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వడమే కాకుండా రైతుబంధు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అయినటువంటి దళిత బంధు కుల వృత్తులు చేసుకునే వారికి బీసీ బంధు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ రైతుబంధు రైతు బీమా ఇలా పలు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివాజీ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బన్సిలాల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ కోఆప్షన్ సభ్యులు ఖదీర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్ కోఆప్షన్ సభ్యులు ఖదీర్ ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్ పలు రైతుబంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ సోషల్ మీడియా ప్రతినిధి వెంకటేశ్వర్లు మహిళా విభాగం అధ్యక్షులు భవాని గ్రామా పంచాయతీ ల సర్పంచులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాదు ధర్నాను జయప్రదం చేయండి

**గార్ల అక్టోబర్ 3 (మనం న్యూస్):-** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని నేడు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద అంగన్వాడీల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పనులు అన్ని చేయించుకుంటున్న ప్రభుత్వం వారికి కనీస వేతనం అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని మండిపడ్డారు. అంగన్వాడీలకు నెలకు 26 వేల రూపాయలు, అంగన్వాడి టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేడు ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నా లో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అందోళన లో జిల్లా, మండల నాయకులు నీలాదేవి, టి.పద్మ, వి.సుజాత, బి.కృష్ణ కుమారి, విక్టోరియా, ఎమ్మెల్యా, శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ప్రతి ఓటరు తమ ఓటుహక్కును పరిశీలన చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్ జండర్లు నమోదైనట్లు చెప్పారు . 14130 మంది దివ్యాంగులు ఓటు హక్కు కలిగిఉన్నట్లు చెప్పారు . 4 వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించనున్నట్లు చెప్పారు . ప్రకటించిన ఓటరు జాబితాను అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు , నియోజక వర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లోను , అన్ని పోలింగ్ కేంద్రాల్లోను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు . జనాభా లెక్కల ప్రకారం ఇంకనూ ఓటుహక్కు నమోదు చేసుకోవాల్సిన వారున్నారని , తప్పని సరిగా ఓటరు హెల్ప్ లైన్ , యన్విఎస్పి యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని చెప్పారు . ఓటరు జాబితాను బాద్యతగా పరిశీలన చేసుకుని ఓటుహక్కును పరిశీలన చేసుకోవాలని చెప్పారు . చివరి నిమిషం వరకు వేచి ఉండి ఓటుహక్కు లేదనే పిర్యాదులు రావొద్దని ఆమె సూచించారు . ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సలహాలు , సూచనలు తీసుకుంటున్నట్లు చెప్పారు . ఆగష్టు 21 న ప్రకటించి ముసాయిదా ఓటరు జాబితా తదుపరి వచ్చిన 68703 అభ్యంతరాలను పరిష్కరించినట్లు ఆమె తెలిపారు . అనంతరం దివ్యాంగులు , 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు మ్యాపింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు . ఈ సమావేశంలో ఐడిడిఏ పిఒ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ రాంబాబు , డిఆర్డిఓ మధుసూదన్ రాజు , డిఆర్ఓ రవీంద్రనాథ్ , కొత్తగూడెం ఆర్డీఓ శిరీష , ప్రత్యేక ఉప కలెక్టర్ కాశయ్య , నియోజక వర్గ కేంద్రాల తహసిల్దారులుపాల్గొన్నారు

## నిగ్గదీస్తే దాడి చేస్తారా....!

(మొదటి పేజీ తరువాయి)

చేసి తీవ్రంగా గాయపరచడమే కాకుండా తిరిగి వారిపైనే కేసులను పెట్టడం సమంజసం కాదని తెలిపారు. ప్రొటోకాల్ ప్రకారం కనీసం స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్కు సమాచారం ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఆరోపణలకు వివరణ ఇవ్వాల్సింది పోయి నిగ్గదీసిన వారిపై దాడి చేయడం భావ్యం కాదని పేర్కొన్నారు. ఈ ఘటనకు మంత్రి పూర్తి బాధ్యత వహిస్తూ.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ చేయించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని, లేని పక్షంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. అదే విధంగా తమ పార్టీ నేతలు, స్థానికులపై అక్రమంగా పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వరపర్ల ప్రమోద్ కి నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్

**వైరా, అక్టోబర్ 3(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలో 1 వార్డు లో ఇటీవల రోడ్డు ప్రమాదం గాయపడిన వరపర్ల ప్రమొద్ మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గం బీఆర్ యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ బిసి కాలనీ వెళ్ళి ప్రమొద్ భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ప్రమోద్ కుటుంబ సభ్యులను మదన్ లాల్ పరామర్శించారు.నివాళి అర్పించిన వారిలో బీఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి,మరికంటి శివ,పాములు వెంకటేశ్వర్లు, మాదినేని ప్రసాద్,అప్పం సురేష్, పుప్పల అనంతరమయ్య,సరిపుడి కోటేశ్వరరావు, ముల దుర్గా ప్రసాద్,,అదురి ప్రేమ్ కుమార్,బత్తుల వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## మహిళల సొంతింటి కల...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి మహిళా సోదరీమణులు, ఆడబిడ్డల దీవెనలు ఉండాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరావు, డిసిసిబి డైరెక్టర్ చలగుళ్ళ కృష్ణయ్య ,బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ , ప్రధాన కార్యదర్శి అంకంరాజు ,కౌన్సిలర్ లు ,లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు........

# కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి

– సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

**ఖమ్మం, అక్టోబర్ 03(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉత్తరప్రదేశ్ లఖింపూర్ ఖేరిలో రైతులపై నుంచి కారు నడిపి నలుగురు రైతులతోపాటు జర్నలిస్టు మృతికి కారకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ కుమారుడు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు ఖమ్మంలో రైతు సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు యం.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం అందించాలని, వేలాది మంది రైతులపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు తుమ్మా విష్ణువర్ధన్, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, ఆవుల అశోక్, ర్యాన్నీ, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వై ప్రకాష్, సుదర్శన్, ఖాసిం, జానకీ, ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# నిరుద్యోగులను మోసం చేసిన కేసిఆర్ కు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

## నిరుద్యోగ నిరసన దీక్షలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, అక్టోబర్ 3(మనం న్యూస్) :** ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ యువత తగిన బుద్ధి చెప్పాలని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఉద్యోగాల పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగ యువతను మోసం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన దీక్షను ఆయన చేపట్టారు. తొలుత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నిరసన దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ నియామకాల్లో ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని మండిపడ్డారు. అనేక మంది పేద విద్యార్థులు పల్లెలను విడిచి నగరాలకు చేరుకొని కోచింగుల పేరుతో వేల రూపాయలు ఖర్చుచేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీలో జరిగిన అవకతవకలపై మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమిస్తూనే ఉన్నామన్నారు. టీఎస్పీఎస్సీని ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చుకుందన్నారు. రాజకీయాల్లో పదవులు ఇవ్వలేని వారికి బోర్డు సభ్యులుగా నియమించారన్నారు. గుమస్తా స్థాయి లేని వారు గ్రూప్–1 పరీక్ష ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ జరిగినప్పుడే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి అర్హులను నియమిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. నియామకాలు చేపట్టాల్సిన బోర్డులోనే శాశ్వత నియామకాలు లేకుండా పోయిందన్నారు. టిఎస్పిఎస్సి నిర్వాకం నిర్లక్ష్యంపై సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన దీక్షను సీపీఐ(ఎం) జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, సిపిఐ నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సందర్శించి సంపూర్ణ సంఘీభావం మద్దతు ప్రకటించారు. దీక్షను స్వాతంత్ర్య సమరయోధుడు కొత్త జనార్ధన్ రావు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. అనంతరం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు మమ్మద్ జావిద్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోతు రాందాస్ నాయక్, వైరా టీపిసిసి సభ్యులు వడ్డె నారాయణరావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని రమేష్ బాబు, సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నేలకొండపల్లి యంపీటీసీ దోసపాటి కల్పన, కళ్ళెం వెంకటరెడ్డి, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి రాంరెడ్డి, బిచ్చాల భిక్షం, మద్ది వీరారెడ్డి, హాఫిజ్ ఉస్సేన్ రాజశేఖర్, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, కెతినేని వేణు, కట్టకోల నాగేశ్వరరావు, పెంద్ర అంజయ్య, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, పగిడికత్తుల సుదర్శన్, ఎడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు..



# దళిత బంధు ఉచిత విద్యుత్ సాధనకై నేడే సదస్సు

## కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపెట్ల సత్యనారాయణ

**నేలకొండపల్లి, అక్టోబర్ 3(మనం న్యూస్) :** దళిత బంధు ఉచిత విద్యుత్ సాధనకై నేడు నేలకొండపల్లిలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో జరిగే కెవిపిఎస్ మండల సదస్సును జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపెట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. సదస్సు జయప్రదం కోరుతూ మండలంలోని అనేక గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో దళిత కాలనీలలో ప్రజలు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. దళితవాడలలో కనీస మౌలిక సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరిలో లబ్ధిదారులను ఎంపిక చేసి రెండేళ్లు గడుస్తున్న నేటికీ నిధులు మంజూరు చేయలేదన్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో దళితులకు ప్రభుత్వం మంజూరి చేయాల్సిన ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను తక్షణమే పంపిణీ చేయాలని లేని ఎడల దళితులను పెద్ద ఎత్తున సమీకరించి కలెక్టరేట్ ముట్టడి చేపడుతామన్నారు. మండలంలోని అనేక దళితవాడలలో నేటికి స్మశాన వాటికలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళి తవాడకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని చెబుతున్న అది ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదన్నారు. లబ్ధిదారుల ఎంపికలో జాప్యం పట్ల ప్రజలు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఎస్సీలకు ఎక్కువ ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితవాడలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడల దళితులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు బండి రామమూర్తి, మండల నాయకులు పొట్టపింజర స్టాలిన్, పొట్టపింజర నరేష్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కట్టకుల వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ రావు, ప్రశాంత్, పుల్లయ్య, దీనయ్య, దావీదు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో రఘునాథపాలెం ఆదర్శం

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**రఘునాథపాలెం, అక్టోబర్ 3(మనం న్యూస్) :** అభివృద్ధి పనుల్లో రఘునాథపాలెం మండలం మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రఘునాథపాలెం మండలంలో రూ.1.92కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. పరికలబోడు తండా, మల్లేపల్లి, రాముల తండా, బావాజీ తండా, జింకల తండా గ్రామాల్లో ఎన్ఆర్ఈ జిఎస్, ఎస్డిఎఫ్, సుడా నిధులు బావోజీ తండా గ్రామంలో రూ.39.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్, హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభోత్సవం చేశారు. రాముల తండా గ్రామంలో రూ.35.69 లక్షలతో హైమాస్ట్ లైట్స్, గ్రామంలో నిర్మించిన 5–సీసీ రోడ్స్ ను ప్రారంభోత్సవం చేశారు. గడ్డికుంట తండా, మల్లేపల్లి గ్రామంలో రూ.11.50 లక్షలతో చేపట్టిన 2–అభివృద్ధి పనులు, హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభోత్సవం చేశారు. పరికలబోడు తండా గ్రామంలో రూ.31.50 లక్షలతో చేపట్టిన 7 అభివృద్ధి పనులు, హై మాస్ట్ లైట్స్ ను మంత్రి ప్రారంభించారు. జింకల తండా గ్రామంలో రూ.54.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్స్, డ్రెయిన్స్ ఇతర అభివృద్ధి పనులు, హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభించారు. రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన జింకల తండా గ్రామ పంచాయితీ కార్యాలయం ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమం లో డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జడ్ పి టీ సి ప్రియాంక, ఎం.పి.పి.గౌరీ, తహసీల్దార్ విల్సన్, ఎం పి డి ఓ.రామకృష్ణ, ఇ ఇ పి.ఆర్. కె వి.కె.శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ సండ్ర శంకుస్థాపన



**సత్తుపల్లి అక్టోబర్ 02(మనం న్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి డప్పు వాయిద్యాలతో కోలాటాలతో గ్రామాల ప్రజానీకం ఘన స్వాగతం పలికారు, అనంతరం పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. కాకర్లపల్లి గ్రామంలో... బిటి రోడ్లు, సీసీ రోడ్లు, ఎస్సి కాలనీ లో కమ్యూనిటిహాల్, ప్రాథమిక పాఠశాల బిల్డింగ్ లకు 900 లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. ద్రాక్షపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రహదారులకు 45 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. బుగ్గపాడు గ్రామంలో... బిటి రోడ్లు,సీసీ రోడ్లు,బ్రిడ్జి, ఎస్సి, ఎస్టి కాలనీ లో కమ్యూనిటిహాల్ లు,పశువైద్యశాల,అంగనవాడి భవనంలకు గాను 547 లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేసినారు...రేగళ్లపాడు గ్రామంలో...అంతర్గత సీసీ రహదారులు, ఎస్టి కాలనీ లో కమ్యూనిటిహాల్, 60 లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేసినారు...యాతాలకుంట గ్రామంలో...అంతర్గత సీసీ రహదారులు,గ్రావెల్ రోడ్లు 90 లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేసినారు... నారాయణపురం గ్రామంలో బిటి రోడ్లు, సీసీ రోడ్లు, గ్రావెల్స్ రోడ్లు కు గాను కమ్యూనిటిహాల్, 427.50 లక్షల వ్యయంతో శంకుస్థాపనలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ హైమావతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, నారాయణపురం సర్పంచ్ దేశి రెడ్డి రంగారెడ్డి, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, గోగులమూడి బాలాజీ రెడ్డి, మండలంలో పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు సొసైటీ చైర్మన్లు టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు..

# కర్ణాటకలో అమలు చేస్తున్నాం... తెలంగాణలోనూ నిలబెట్టుకుంటాం...!

– తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి – నేలకొండపల్లి లో కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం

**నేలకొండపల్లి, అక్టోబర్ 2(మనం న్యూస్) :** ప్రజలకు ఏం కావాలో .... వాళ్లు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు... వారి ఆకాంక్షలకనుగుణంగానే హామీలిస్తాం... వాటిని అధికారంలోకి వచ్చాక చేసి చూపుతాం... కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం.... తెలంగాణలోనూ అధికారం వచ్చాక ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామఫంక్షన్ హాల్లో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత మండల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అనేక హామీలిచ్చామని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. ఇళ్లు లేని ఎంతోమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారంటీలు ఇచ్చామని అధికారమొచ్చాక వాటిని అమలు చేసి చూపుతామని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పార్టీలోని ప్రతి నాయకుడికి, కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకో ఆరవై రోజులు కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే



తమతో పాటు తమను నమ్ముకున్న ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని సూచించారు. సోనియమ్మ ప్రకటించిన ఆరుగ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ లు బచ్చలకూర జ్యోతి, కోంద్రు విజయలక్ష్మి, రామకృష్ణ, మాగి పుల్లయ్య, ఈపూరి సుజాత, ఎంపీటీసీ లు ఉసిరికాయల లక్ష్మయ్య, కట్టెకోల సుధాకర్, మాజీ జెడ్పీటీసీ లు మీసా ముత్తయ్య, కుక్కల హనుమంతరావు, సీనియర్ నాయకులు చాగంటి నారాయణ, ఆరెకట్ల గురవయ్య, దండా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లక్కం ఏడుకొండలు, వార్డు మెంబర్లు బుజ్జిమళ్ల హైమవతి, నిమ్మగడ్డ గౌరీ, పి. నాగిరెడ్డి, వాకా బేబి, చిదుముల మానస, చిలకల సీతారావమ్మ, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, వాకా శ్రీనాథ్, మామిడి వెంకన్న, జాన్ రెడ్డి, రాయపూడి నారాయణ రావు, శ్రీను, ముక్కంటి, కన్నయ్య, రామరావు, మోహన్ రెడ్డి, లక్ష్మినారాయణ, శ్రీనివాసరావు, సైదులు, వాసు, కన్నా రెడ్డి, ఖాజా ఉన్నారు.

# అర్హులందరికీ గృహ లక్ష్మి పథకం వర్తింపజేయాలి

ఇల్లందు తహశీల్దార్ కి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వినతి



**ఇల్లందు అక్టోబర్ 03 (మనం న్యూస్):** అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ఇల్లందు తహశీల్దార్‌కి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ఆధీనంలో ఉన్న భూమిని ఇటీవలే క్రమబద్ధీకరణ చేసుకోవడానికి అవకాశం ఇచ్చినప్పటికీ అసలైన నిరుపేదలు భూమిని క్రమబద్ధీకరణ చేసుకోడంలో లోపం జరిగిందని, అసలైన లబ్ధిదారులు వాళ్లే కాబట్టి ఇలాంటి నిబంధనలు లేకుండా నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అందింపజేయాలని కోరారు. ఈ సమస్యను ఎమ్మెల్యే కి కలెక్టర్ కి మంత్రులకు తెలియజేస్తామని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో చుట్టుపక్కల లేని నిబంధనలు ఇల్లందు పట్టణంలోనే ఎందుకని ప్రశ్నించారు. అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేసేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, అంకె పాక నవీన్ కుమార్. మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు, భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ నాయకులు ఎర్ర ఈశ్వర్ , సూర్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

.. డబ్బు రాజకీయాలను పెంచిందే పొంగులేటి ...బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

**నేలకొండపల్లి, అక్టోబర్ 3(మనం న్యూస్) :** పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు పనులను వృత్తిగా చేసుకుంటూ అక్రమ సంపాదనతో రాజకీయాలలోకి వచ్చి డబ్బు ప్రాధాన్యతను పెంచినది డబ్బుతో ప్రజలను ప్రలోభాలకు గురి చేసినది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ పేరుతో అన్ని రాష్ట్రాలలో కాంట్రాక్టు పనులు చేస్తూ అనతి కాలంలోనే వేల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించిన అవినీతిపరుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాయితీగా తనకున్న దాంట్లోనే పేదలకు సేవ చేస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్న కందాలను చూసి ఓర్వలేకనే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఎక్కడ వస్తుందో తెలియక మతిభ్రమించి వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. ఒక దశలో బిఆర్ఎస్ పార్టీ తనను బయటకు పంపించడంతో దిక్కుతోచక కాంగ్రెస్ నా బిజెపి నా అంటూ ఎటూ తేల్చుకోలేక పిచ్చి లేచిన వాడిలా కాలం వెళ్లదీశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు నేటికీ టిక్కెట్టు ఎక్కడ వస్తుందో కూడా తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఎవరితో ఏం మాట్లాడుతున్నారో ఏం చేస్తున్నారో కూడా అర్థంకానీ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పాలేరులో తన సొంత ఖర్చులతో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పేదలకు సేవ చేస్తున్న మహనీయుడు కందాలన్నారు. అటువంటి నాయకుడిని విమర్శించే హక్కు అర్హత పొంగులేటికి లేదన్నారు. పాలేరు నియోజకవర్గంలో కందాలను ఎదుర్కొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఇకపై ఎమ్మెల్యేపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, పార్టీ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, ఎంపిటిసి శీలం వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, భూక్య సుధాకర్, గొలుసు రవి, వంగవీటి నాగేశ్వరరావు, ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జియం జాన్ ఆనంద్

**ఇల్లందు, అక్టోబర్ 03 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలవల్ల మెడికల్ అన్ఫిట్ అయినా వారసులకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల వారసులకు మంగళవారం జియం కార్యాలయం లో ఏరియా జియం జాన్ ఆనంద్ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని



మెరుగుపరచుకొని ఉన్నతస్తానాలకు ఎదగాలన్నారు. సింగరేణి లో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. ఇందులో ఒకరికి ఇల్లందు ఏరియా లోనే క్లారికల్ గ్రేడ్ –3 ట్రిని గా, మరొకరికి రామగుండం–2 ఏరియా భూగర్భ గని లో పనిచేయుటకు నియామక ఉత్తర్వు అందజేశా మని రామగుండం ఏరియా–2 జి.యం. కు రిపోర్ట్ చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం మల్లారం మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు, ఎస్టేట్ అధికారి శివ కుమార్, సినియర్ అసిస్టెంట్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నుండి జాతీయ స్థాయికి ఎదుగుదల

-- విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేసిన ఎస్ఐ

**కారేపల్లి, అక్టోబర్ 3 (మన న్యూస్):** విద్యార్థులు పాఠశాల స్థాయిలో చూపే ప్రతిభతోనే జాతీయ స్థాయికి ఎదుగుతారని కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీ కవిత ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎన్నారై దుర్గా రాజ్ కుమార్ సహకారంతో 25 వేల రూపాయల క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దారుడ్యం పెంపొందించడానికి తోడ్పడతాయని అన్నారు. ఈ క్రీడా సామాగ్రిని ఎన్నారై దుర్గా రాజ్ కుమార్ సహకారంతో గురుకుల పాఠశాల విద్యార్థులకు అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా క్రీడల్లో రజిత పథకం సాధించిన విద్యార్థిని గురుకుల పాఠశాలకు చెందినవారే అని అన్న విడా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికలు రూపొందించుకొని



ఉన్నత చదువులు చదివి రాణించాలన్నారు. చదువు జీవితంలో మనిషి ఉన్నత స్థితికి చేరుస్తుందని,తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యార్థులు సహకారం చేయాలని సూచించారు. కష్టపడి లక్ష్యసాధన చేదించాలన్నారు.తమకు క్రీడా సామాగ్రిని అందజేయటంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై రామారావుకి పలువురు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లిల్లీ, ఉప ప్రధానోపాధ్యాయురాలు మేరీ, ఉపాధ్యాయులు పద్మజ, కవిత, కల్పన, నసీమా, ఆసియా పర్వీన్, భవాని, సుమలత, క్రీడా ఉపాధ్యాయులు ఊర్మిళ, సారిక తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన



**ఖమ్మం, అక్టోబర్ 3(మనం బ్యూరో) :** ఖమ్మం నగరంలోని పలు డివిజన్ లలో రూ. 2.48 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో 4వ డివిజన్ రాజీవ్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద మున్సిపల్ సాధారణ నిధులు రూ. 63.99 లక్షలతో నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్ ప్రారంభోత్సవం, స్పోర్ట్స్ కిట్స్, టీ షర్ట్స్ లను పంపిణీ, 30వ డివిజన్ సుందరయ్య నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 30 లక్షల నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎస్డిఎఫ్ నిధులు రూ. 90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 51, 52వ డివిజన్ సరిత క్లినిక్ సెంటర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఇప్పటికే అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మురికికూపంలా వున్న గోల్లపాడు చానల్ ని సుందరంగా చేశామన్నారు. గోల్లపాడు చానల్ లో 10 పార్కులు ఏర్పాటుచేసి, తెలంగాణ వైతాళికుల పేర్లు పెట్టామన్నారు. 11 కి.మీ. మేర గోల్లపాడు చానల్ అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. రూ. 106 కోట్ల ఖర్చుతో అండర్ డ్రైనేజి, ప్రకాష్ నగర్ దగ్గర ఎస్టిపి నిర్మించి, మురుగునీటిని ట్రీట్ చేసి, మున్నేరులో వదులుతున్నట్లు ఆయన అన్నారు. యువత ఫిట్ గా వుండాలనే ప్రభుత్వ సంకల్పంతో పల్లెల్లో, పట్టణాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేశామన్నారు. క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొంగళిపురుగులా వున్న ఖమ్మాన్ని సీతాకోకచిలు కలా మార్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 606 తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అర ఎకరం నుండి రెండు ఎకరాల స్థలాల్లో వసతులతో ఏర్పాటుచేసినట్లు, దీనితో ఓపెన్ స్థలాల రక్షణతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగమైన పార్కులు, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలకు కిట్ల పంపిణి జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కిట్లలో 75 టీ షర్ట్స్, క్రికెట్ పూర్తి కిట్, వాలీబాల్, నెట్స్, జిమ్పరికరాలు, స్కిప్పింగ్ తదితరాలు వున్నట్లు ఆయన అన్నారు. వార్డ్ స్థాయిలో ప్రతిభ వున్న పిల్లలను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ లు దండా జ్యోతి రెడ్డి, ముక్కాల కమల, బుర్రి వెంకట్ కుమార్, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, పసుమర్తి రాం మోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

...రూ.1.36 కోట్ల విలువైన చెక్కులకు లబ్ధిదారులకు అందజేత ..లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, అక్టోబర్ 3(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబందించి చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం విడిఓస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మీ/షాది ముభారక్ కు సంబంధించి చెక్కులను 68 మంది లబ్ధిదారులకు, బిసి లకు ఆర్థిక సహాయంకు గాను, 42 మంది లబ్దిదారులకు, మైనార్టీ లకు ఆర్థిక చేయూత క్రింద 26 మంది లబ్ధిదారులకు, మొత్తంగా రూ.1.36 కోట్ల విలువైన చెక్కులను మంత్రి స్వయంగా లబ్దిదారులకు పంపిణి చేశారు. పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు ఈ క్యాంపు కార్యాలయంలో అందించడం జరిగిందన్నారు. వందల కోట్ల రూపాయలు ఈ వేదిక ద్వారా అందించడం చాలా సంతోషంగా ఉందని ఇది నాకు దేవాలయం తో సమానమని మంత్రి అన్నారు. పేద ప్రజల అభ్యున్నతిని కాంక్షించి, పేదలందరు తన కాళ్ళ మీద తాము ఎదగాలని తమకు చేతనైన వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకెళ్లేందుకు అందిస్తున్న ఈ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందుకున్న వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఇదే క్యాంపు కార్యాలయం నుండి పేద ఇంటి ఆడపిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 8,733 మందికి గాను రూ. 82.41 కోట్ల రూపాయలు పంపిణి చేయడం జరిగిందన్నారు. వివిధ చికిత్సలు చేసుకుని సిఎల్ఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న 5,124 చెక్కులను గాను రూ. 20.48 కోట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాల పంపిణికి ఇది వేదిక అయిందని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రి ఏర్పాటు చేసిన భోజనాలను



నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించి వారికి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, రఘునాథపాలెం జెడ్పిటిసి ఎం. ప్రియాంక, నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

3

# గృహలక్ష్మీ మంజూరైన పత్రాలను పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్

పాల్గొన్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు

**ఎర్రుపాలెం, అక్టోబర్ 3 ( మనం న్యూస్)**:సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల కల సాకారం చేసే ఆపద్బాంధవుడని జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. ఎర్రుపాలెం మండల లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల అర్హత పత్రాలను ఎర్రుపాలెం రైతువేదికలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కమల్ రాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్గా నిలిచిందన్నారు.ఎన్నో ఏండ్ల నాటి పేదల కలలను సీఎం కేసీఆర్ గారు సాకారం చేశారని, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు.పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. దీంతో పాటు సొంత జాగా ఉన్న పేదలకు గృహలక్ష్మి పథకంతో పేద, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారు చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ఆ స్థలం వారికే చెందే విధంగా ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ను కాపాడుకొని మధిర నియోజకవర్గంలో



బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రారంభం

... ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 3(మనం బ్యూరో) :** నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ నగర్ లో రూ. 580.80 లక్షలతో నిర్మించిన 91 డబుల్ బెడ్ రూం ఇళ్లు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వమే కట్టించి, పేదలకు పంపిణీ చేస్తున్నదని అన్నారు. పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఏదో ఓ ఇంటికి ఇంత డబ్బు, మెటీరియల్ ఇచ్చి చేతులు దులుపుకోకుండా, ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం పెంచే విధంగా ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేసి అందిస్తున్నదని అన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధదారులను ఎంపిక చేసి వారికి ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మంలో నలు దిక్కుల అభివృద్ధి చేసుకున్నామని, కార్పొరేషన్ లోని ప్రతి డివిజన్ లో ప్రజలకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. వైఎస్సార్ నగర్ లోని పిల్లలకు స్కూల్ దగ్గర్లో లేనిది గుర్తించి, ఇందులోనే నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటుచేసి ప్రారంభించు కున్నామన్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత నిచ్చి, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా విద్యాధికారి ఏ. సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి ఇఇ శ్యాం ప్రసాద్, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాస రావు, సిఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, రామకృష్ణ, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సిహెచ్. స్వామి, కార్పొరేటర్ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు బీఎస్పీ అభ్యర్థిగా అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్




**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గ బీఎస్పీ (బహుజన సమాజ్ పార్టీ) ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ ఖరారయ్యారు. హైదరాబాద్ లోని లకిడికపూల్ పార్టీ ఆఫీస్ లో ఏడు రాష్ట్రాల కో-ఆర్డినేటర్ ఎంపీ గౌతమ్ రాంజీ , రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 20 మందితో తొలి జాబితాను విడుదల చేశారు. అందులో డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ పేరును ప్రకటించడంపై పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తప్పకుండా పాలేరులో బిఎస్పీ జెండా ఎగర వేసేందుకు సైనికుల్లా కృషి చేస్తామని పేర్కొంటున్నారు.

# గ్రామీణ స్థాయిలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంది

– క్రీడలతో మానసిక పరిపక్వత పెరుగుతుంది – 27 క్రీడా ప్రాంగణాలకు సామాగ్రి అందజేత



**కారేపల్లి, అక్టోబర్ 3 (మన న్యూస్):** గ్రామీణ స్థాయిలో ఉన్న యువతలోని అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని సింగరేణి మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 27 క్రీడా ప్రాంగణాలకు సంబంధించి క్రీడా సామాగ్రిని ఆయా పంచాయతీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. క్రీడలతో శారీరక పరిపుష్టి కలగడమే కాకుండా మానసిక పరిపక్వత సైతం పెరుగుతుందని తద్వారా జీవితంలో ఎదురవబోయి ఎటువంటి ఒడిదుడుకులైన సులువుగా ఎదుర్కోవచ్చు అన్నారు. నేడు జాతీయస్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులందరూ గ్రామస్థాయిలో నుండే వచ్చారన్నారు. క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని, మండలానికి సుమారు 7 లక్షల రూపాయలకు పైగా వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడమే కాకుండా, సామాగ్రిని అందించడం ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. యువకులు సాయంత్రం సమయంలో ప్రభుత్వం అందజేసిన క్రీడా పరికరాలను వినియోగించి వివిధ క్రీడల్లో తమలో దాగివున్న నైపుణ్యాన్ని నిరూపించుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు క్రీడా పరికరాలను పర్యవేక్షిస్తూ యువతకు క్రీడలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ప్రతి పంచాయతీలో మౌలిక వసతులు కల్పిస్తుందని గుర్తు చేశారు. కారేపల్లి ఎస్ఐ పి రామారావు మాట్లాడుతూ క్రీడా సామాగ్రిని యువకులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు పర్యవేక్షణ బాధ్యతను సక్రమంగా ఉండాలని సూచించారు నేడు గ్రామీణ క్రీడాకారులే జాతీయ అంతర్జాతీయ పోటీలలో రాణిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వంకాయల సురేష్ కుమార్, ఎంపీఓ చెరుకుమళ్ళ శ్రీనివాసరావు, జడ్పిటిసి వాంకుడోత్ జగన్, సోసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దారావత్ పాండ్యా నాయక్, భాగం రూప నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర చిత్రం పటాలికి క్షీరాభిషేకం



**సత్తుపల్లి, అక్టోబర్ 03(మనం న్యూస్): :** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళితులందరికీ దళితుబంధు అందజేయాలని మంత్రి కేటీఆర్ ప్రకటించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసీఆర్ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13 వ కౌన్సిలర్లు అద్దంకి అనిల్,3 వ వార్డు కౌన్సిలర్లు మేకల భవాని నరసింహారావు, వార్డు కౌన్సిలర్లు,నడ్డి ఆనందరావు జమలమ్మ, అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా దళిత బంధు అందజేయాలని కేటీఆర్ ప్రకటించి, ప్రకటించిన కొద్ది గంటల్లోనే జీవో జారీ చేసిన ఘనత కేసీఆర్ కి దక్కిందని సత్తుపల్లి పట్టణం లో ఉన్న దళితులందరి తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ కి కేటీఆర్ కి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి కి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావుచ డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్కే రఫీ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి మల్లూరి అంకం రాజు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం లబ్దిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

3 వ వార్డు కౌన్సిలర్ కర్నాటి భారతి



**మధిర, అక్టోబర్ 3 (మనం న్యూస్)**: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులకు మంజూరైన పత్రాలను వార్డులో గల 19 మంది లబ్ధిదారులకు మధిర మున్సిపల్ (అంబర్పేట) మూడో వార్డు కౌన్సిలర్ కర్నాటి భారతి చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భారతి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేసిన సీఎం కేసీఆర్ కి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకి, [illegible] సహకరించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ లతా జయకర్ కు, పాలకవర్గానికి [illegible] కృతజ్ఞతలు వార్డ్ ప్రజల తరఫున తెలియజేశారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎంగా కెసిఆర్ ని, మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా లింగాల కమల్ రాజు ని గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు.

## బిస్ రాజు పల్లి తండాలో రామసహాయం మాధవిరెడ్డి పల్లె నిద్ర



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 03 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా గిరిజన తండాల్లో వారి సమస్యలను తెలుసుకొని కాంగ్రెస్ మేనిఫెస్టో వివరించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గిరిజన తండాల్లో వారి జీవన విధానం మారుతుందని ఇన్ని సంవత్సరాలు పాలించిన ఇతర పార్టీలు గిరిజనులకు చేసింది ఏం లేదని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వారి జీవన విధానం మెరుగుపడిందని ఆమె అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గిరిజన తండాలకు చేసింది ఏమీ లేదని వారి జీవన విధానాన్ని ఒక కాంగ్రెస్ పార్టీ మార్చుతుందని ఇంకో 50 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపడుతుందని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను తప్పకుండా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల మధుసూదన్ రెడ్డి ఉల్లోజు తిరుమలేష్ నీరుడు లాజరస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గూగులోతు వీరన్న ధరావత్ నాణ్య నునావత్ వీరన్న బోడ సుధాకర్ భూక్య నగేష్ మాజీ సర్పంచ్ రామావత్ కైక గుగులోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సత్తుపల్లి అక్టోబర్ 3(మనం న్యూస్) :** సత్తుపల్లి మండల పరిధిలోని బుధవారం ఉదయం 10 గం ల నుండి సాయంత్రం 5 గం ల వరకు గంగారం సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణముగా ఆ సబ్ స్టేషన్ లో పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగనుంది. గంగారం, బేతుపల్లీ,తాళ్ళమడ, చిన్న పాకలగుడెం, రామగోవిందపురం, గ్రామాల ప్రజలు సహకరించగలరని స్థానిక ఏఈ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల హక్కులను అమలు చేయాలి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె శిక్షణ శిబిరానికి సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు సందర్శించి వారికి చెందాల్సిన జీవో నెంబరు 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్ తో సహా చెల్లించాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కొత్త మెయిన్ లో సవరించాలని మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వకూడదని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి అవసరమైన గ్యాస్ను సబ్సిడీకి ఇవ్వాలని వారి గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని అక్రమ తొలగింపులు అరికట్టాలని రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని వంట చెట్లు పంట పాత్రలు మౌలిక వసతులు కల్పించాలని వారికి యూనిఫాముగా కాటన్ దుస్తులను ఇవ్వాలని సామాజిక బాధ్యత కల్పించాలని ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి డిమాండ్ చేశారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించని ఎడల రాబోవు రోజుల్లో సరైన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంద తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. తిమ్మిడి హనుమంతరావు. సిఐటియు మండల కార్యదర్శి వర్షపాంగ్ వీరన్న. గొడుగు ముత్తమ్మ. నాయని పద్మ. వీరమ్మ. షేక్ జాన్వి బి . అన్నం సుహాసిని. జ్యోతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిహెచ్‌సిని ఆకస్మిత తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**నేలకొండపల్లి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** నేలకొండపల్లి నందు ఆరోగ్య మహిళ కార్యక్రమంను డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ వైద్యాధికారి ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ నాగమణి నిర్వహించారు. 18 సంవత్సరాల పైబడిన స్త్రీలను క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు( ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్) నిర్వహించారు. సస్పెక్టెడ్ క్యాన్సర్ రోగులను జిల్లా ఆసుపత్రికి ఆర్‌బిఎస్‌కె వెహికల్ ద్వారా పంపించారు. అక్కడ ఉచితముగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి మాలతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు ఇక్కడ మహిళలకు జరుగుతున్న సేవలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ శ్రావణ్ కుమార్ తో మాట్లాడుతూ రోగులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అందరికీ వైద్య సేవలు అందించాలని వారు ఆదేశించారు. తదుపరి ల్యాబ్ ఫార్మసీ మందులు మరియు రికార్డులను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిడిఎంఓ డాక్టర్ నిరోషా, ఎంఎల్‌హెచ్‌పిలు అనూష, ఉమామహేశ్వరి, హెచ్ఇఓలు చంద్రశేఖర రావు. వీరన్న . ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి, ఆశాలు పాల్గొన్నారు.



# ,పొంగులేటి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ మేనిఫెస్టో

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామపంచాయతీలో ఇంటింటికి కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరో 50 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే ప్రజలకు అన్ని విధాల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మాయ మాటలు చెప్పి మభ్యపెడుతుందని లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల పేరుతో దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు న్యాయం జరగాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి కుటుంబ సభ్యులు పొంగులేటి శ్రీలక్ష్మి రూపమ్మ నీలమ్మ పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి బెల్లం శ్రీనివాస్ ఉన్నం రాజశేఖర్ బాజా సత్యనారాయణ గుగులోత్ పాపా నాయక్ జాల కిరణ్ బొడ నరేష్ బోడ మల్సూర్ బోడ ఉపేందర్ బొడసుధాకర్ ఇస్లావత్ నరేష్ తదితరు లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పట్టికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పట్టికను ఆవిష్కరించిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అనంతరం ఆంజనేయస్వామి. ముత్యాలమ్మ తల్లి దేవాలయాల అభివృద్ధి కొరకు విరాళాలు అందించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ప్రజల కోరిక మేరకు మినీ ఫంక్షన్ హాల్. పాండవుల దేవాలయం. సీయోను రాజు చర్చికి విరాళాలు అందజేశారు. భైరవునిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వారు 22 కుటుంబాల నుండి పాలేరు శాసనసభ సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారి సమక్షంలో నేలకొండపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి ఎంపీపీ వజ్రా రమ్య సి డి సి చైర్మన్ నెల్లూరు లీల ప్రసాద్ టిఆర్ఎస్ నాయకులు యాతాకుల భాస్కర్. వజ్జా శ్రీనివాసరావు. మరికంటి రేణుబాబు. నేలకొండపల్లి మెజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్. సదాశివపురం సర్పంచ్ యాతాకులలక్ష్మి. మాజీ సర్పంచ్ చిర్రా ముక్కంటి .గ్రామ అధ్యక్షుడు జలపల్లి కాంతయ్య. కార్యదర్శి కొమ్ము గోపాలకృష్ణ. గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు



# మండల తిరుమలయపాలెం ఫోటోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** ఫోటోగ్రాఫర్ల ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం మేరకు తిరుమలాయపాలెం మండల ఫోటో గ్రాఫర్ల నూతన కమిటీ మొట్టమొదటిసారిగా ఓటింగ్ ద్వారా ఈ ప్రక్రియ జరిగింది. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నిక లో అధ్యక్షులుగా బానోత్ బాహు సింగ్ కార్యదర్శిగా దార మల్ల శంకర్ కోశాధికారిగా జావిద్ పాష భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఎన్నికల అధికారులుగా జిల్లా కమిటీ సభ్యులు ఆర్ కే బాబాయ్ హుస్సేన్, యాకోబ్, భాష, జిల్లా అధ్యక్షులు నాగరాజు ఎన్నిక నిర్వహించగా ఫోటోగ్రాఫర్ల ఎన్నికలు ప్రశాంతంగా ముగించాయి సుమారు మండల వ్యాప్తంగా 65 మంది ఫోటోగ్రాఫర్లు ఉండగా 59 ఓట్లు పోలయ్యాయి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బానోత్ బాహు సింగ్ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో మండల ఫోటోగ్రాఫర్లు గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ల అభివృద్ధి కోసం వారి హక్కుల కోసం జిల్లా కమిటీ సహకారంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా నాపై పోటీ చేసి ఓటమిపాలైన కమిటీ కూడా ఎంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు దమ్మాయిగూడెం గ్రామంలో రైతు వేదిక లో ఎన్నిక నిర్వహించేందుకు సహకరించిన సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె మోహిన్ రామనబోయిన నాగరాజు, సురేష్, సాయి రెడ్డి, చైతన్య ఇస్లావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.







## వంటావార్పులో మధ్యాహ్న భోజన కార్మికులు

### పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి : బండి రమేష్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది ఈ సమ్మెలో కార్మికులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావాన్ని తెలుపుటకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు పాలేరు డివిజన్ ఇన్చార్జి కామ్రేడ్ బండి రమేష్ గారు సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టి సాకిరి చేస్తున్నాయని 25 సంవత్సరాలుగా వంట పని నమ్ముకొని పనిచేస్తున్నారు ఎప్పటికైనా జీతాలు పెరగకపోతాయా మా బ్రతుకులు బాగుపడకపోతాయా అని ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్నా మధ్యాహ్న భోజన కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ఉద్యమం ద్వారా మాత్రమే కార్మిక హక్కుల సాధన సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వసపంగు వీరన్న వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా మండల ఇన్చార్జి నెర్సుల వెంకటేశ్వర్లు మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు నాయిని పద్మ గొడుగు ముత్తమ్మ జి ఉప్పలమ్మ మంగమ్మ నాగమణి ఉపేంద్ర భద్రమ్మ వెంకటమ్మ ప్రమీల మరియు మండలంలోని ఉన్న వివిధ బడుల నుంచి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొన్నారు



## బాధితున్ని పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామానికి చెందిన బీసీ సంఘం మండల అధ్యక్షుడు మేకల సైదులు ఇటీవల కాలు ఇన్ఫెక్షన్ గురై అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించారు. ఈ మధ్య కాలంలో రాజకీయంగా యాదవులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించడం చాలా దుర్మార్గం అని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ, అఖిల భారత యాదవ మహాసభ, వ్యక్తిగతంగా అండగా ఉంటామని బాధితులకు మనో ధైర్యం కల్పించారు . వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల కురుమ యాదవ సంఘం నాయకులుదొడ్డి సాంబయ్య, రేఖ ముత్తయ్య మేకల యాలాద్రి రామారావు అనపర్తి బాషా, రేఖ యాదగిరి, రేఖ నాగేశ్వరరావు, పుల్లూరి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల సందర్శించిన జిల్లా అధికారి

**కారేపల్లి, అక్టోబర్ 3 (మన న్యూస్):** మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలోని రికార్డులను, సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. లైబ్రరీ సందర్శించారు. కళాశాలకు ఎంసెట్ మెటీరియల్ అందజేస్తామని, ప్రత్యేక తరగతులు నిర్వహించైనా ఎంసెట్ పాఠ్యాంశం బోధించాలని, ఇతర తరగతులు రెగ్యులర్గా తీసుకోవాలని, సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ మీటకోట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమ్మెకు బియస్‌పి సంఘీభావం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 3(మనం న్యూస్) :** మండలంలోని పెద్దతండ గ్రామపంచాయతీ పరిధి నందు తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ చేస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో గ్రామాలలో ప్రజలకు ధైర్యసహసాలతో సేవలు అందించిన ఘనత ఆశ వర్కర్లకు చెందుతుందని, ఇటువంటి ఆశ వర్కర్లకు ప్రభుత్వ వేతనం కింద 18500 రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఆశా వర్కర్స్ చేసే కార్యక్రమాలకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష కార్యక్రమాల్లో కూడా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం రూరల్ మండల ఇంచార్జ్ బచ్చలకూరి బాలరాజు, వీరస్వామి,శేషి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలు

**మధిర, అక్టోబర్ 3 ( మనం న్యూస్):** మధిర రేంజ్ పరిధిలో గల ఏస్ ఆర్ యల్ పి(సి ఎ) ఏరియా నందు వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలలో భాగంగా స్కూలు విద్యార్థులచే ర్యాలీ అవగాహన కార్యక్రమం చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో మధిర రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి మరియు సెక్షన్ అధికారులు మరియు బీట్ అధికారులు పాల్గొన్నారు.



## బెజవాడ రవి పేరు పై అభిమానుల అన్నదానం

**మధిర, అక్టోబర్ 3 ( మనం న్యూస్):** ఇటీవల అనారోగ్యంకి గురైన బెజవాడ రవి ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని కోరుతూ మధిర మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామం, ఆంజనేయస్వామి గుడివద్ద వారి అభిమానులు బెజవాడ రవి అనసూయ దంపతుల పేరుమీద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి వద్ద అన్నదాన నిర్వాహకులు వెలగపూడి పూర్ణ, డాల్ కృష్ణ, బెజవాడ రవి అభిమానులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన మాధవిరెడ్డి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** పిండిప్రోలు ఎస్‌సి కాలనీ కి చెందిన పాల్వాయి ఉపేందర్, బంక సుక్కమ్మ, దాదే బాబు కొన్ని రోజులక్రితం అనారోగ్య కారణం గా మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి మృతుల నివాసాలకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. మాధవి రెడ్డి తో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామకూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ వెంకన్న,రావురి యాకయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ వీరన్న, తదితరులు ఉన్నారు.



## వన్యప్రాణుల వారోత్సవాలు..

**గుండాల అక్టోబర్ 3(మనం న్యూస్):** ఇల్లందు డివిజన్ గుండాల మండలం ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఫారెస్ట్ రేంజర్ మురళి ఆధ్వర్యంలో వన్నె ప్రాణుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుండాల రేంజర్ మురళి మాట్లాడుతూ..వన్యప్రాణులకు ఎటువంటి హామీ కలిగించిన సట్టారీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. వన్యప్రాణులకు కరెంట్ షాక్, ఉచ్చులు ఇలాంటి ద్వారా హతమార్చే ప్రయత్నం చేస్తే వారికి సట్టారీత్యా శిక్ష పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 3 (మనం న్యూస్):** కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడదామని సిపిఎం ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు పేర్కొన్నారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రజాపంద పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం దమ్మాయిగూడం గ్రామంలో సిపిఐ ఎమ్మెల్ ప్రజాపంథా తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కామ్రేడ్ సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ లో మాట్లాడారు. సత్యశోధన, జ్ఞాన శోధన, మనుషులందరూ సామానులేనని, కుల వివక్ష తక్కువ ఎక్కువలు అనే జాడ్యం దోపిడీ వర్గాలు ఆధిపత్య వర్గాలు పాటిస్తున్న దుర్మార్గాలని ఎత్తి చాటిన పూలే కృషితో ఎంతో శ్లోసనీయమైందని వారన్నారు. జ్యోతిబాపూలే సత్యశోధకు సమాజ కృషిని ముందుకు తీసుకుపోవాలని అన్ని రంగాలలో వివక్షను అరికట్టాలని కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎస్సీ ఎస్టీ బీసీ తదితరు అన్ని వర్గాలకు న్యాయమైన ఉచిత విద్యను ప్రభుత్వం అందించాలని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ కూసు అప్పారావు. మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు. వీరదాసు వెంకన్న. పోలే పొంగు వెంకటేష్. వీరదాసులాలయ. దాసరి వెంకన్న. దాసరి వేణు. వీరదాసు మంగమ్మా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# రైతు వ్యతిరేక విధానాలపై రైతులు పోరాడాలి

### వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇల్లందు ప్రధాన రహదారిపై నిరసన

**ఇల్లందు, అక్టోబర్ 03 (మనం న్యూస్):** ఇల్లందు వామపక్ష విప్లవ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అఖిలభారత రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఇల్లందు ప్రధాన రహదారులపై నల్ల జెండాలు నల్ల బ్యానర్లతో నిరసన తెలియజేశారు అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ. సిపిఎం నాయకులు ఎస్ ఏ నబి. సిపిఐ నాయకులు దేవరకొండ శంకర్. ఎండి నాయకులు ప్రసాద్. మోకాల రమేష్ .లు పాల్గొని మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరను కల్పించే ఎం. ఎస్. పి. చట్టం చేయాలని, లఖింపూర్ కేరి ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, స్వామినాథన్ కమిషన్ సూచనలను అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చారిత్రాత్మక ఉద్యమం కొనసాగించడంతో రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించిన బిజెపి ప్రభుత్వం తిరిగి ఆ చట్టాలను అమలులోకి తేవడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, రాతపూర్వకంగా హామీ ఇచ్చిన ప్రభుత్వం తప్పుడు పద్ధతుల్లో మళ్ళీ రైతుల్ని మోసగించ చూస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక, మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా రైతులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. లఖింపూర్ కేరి లో వాహనాలతో రైతులను తొక్కించి చంపిన బ్రిజ్ భూషణ్ కుమార్, అతని కొడుకును శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు బుర్ర వెంకన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో నాయని రాజు, ఆర్ బోస్,తుపాకులనాగేశ్వరరావు ,కోక్కు సారంగపాణి ,రామ్ సింగ్, సురనబాక నాగేశ్వరరావు, తోడేటి నాగేశ్వరరావు ,గుర్రం యాదగిరి ,నరాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారి లేకపాయే

### ఎంపీపీ చోరవతో రోడ్డుకి ఇరువైపులా చెట్లు తొలగింపు

**ఆళ్లపల్లి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** గత సంవత్సరం కాలంగా మండల కేంద్రంలోని అనంతోగు గ్రామం నుండి కాచనపల్లి వెళ్లే రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు పెరిగిన కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో గత రెండు వారాలుగా సంబంధిత అధికారులకు విషయం తెలియజేసిన మొక్కలను తొలగించే విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంన్నారు, గత గురువారం తిర్లాపురం గ్రామానికి చెందిన కుంజ నరేష్ కాచనపల్లి గ్రామం వైపు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఎదురద్దురుగా వస్తున్న ద్విచక్ర వాహనం, బులోరా వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కుంజ నరేష్ తలకు, మోకాలుకి గాయాలు అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మంలోని హాస్పిటల్ కు తీసుకువెళ్లగా ఐదు రోజులు చికిత్స పొందుతూ సోమవారం మరణించడం జరిగింది. చెట్ల తొలగింపు పై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న క్రమంలో స్థానిక ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఎంపీ ఓ బత్తిని శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకొని మండల పరిధిలోని పంచాయతీల కార్యదర్శులతో సహా గ్రామపంచాయతీ సిబ్బంది తో సుమారు వందమంది ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ కావడంతో సింగిల్ రోడ్డు ఉండడం వల్ల రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు వర్షాలకు పెరిగి రోడ్డుపై కి రావడం జరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రమాదాలు జరగకుండా వాటిని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగు సర్పంచ్ గలిగే సమ్మక్క కార్యదర్శులు త్రివేణి, ప్రవీణ్, రమేష్, అనురాధ, జీవన్, విజయ కుమారి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, శోభన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన వనమా గాంధీ



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 3(మనం న్యూస్) :** అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ, మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించారు. వనమా గాంధీ తో పాటు ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు, ఇనుగంటి ప్రసాద్, దావ వెంకట రామయ్య, ఇనపనూరి జమలయ్య, పర్సా మాధవ రావు, మాయర క్రిష్ణ, కళ్లోజు నరసింహ, పాలకుర్తి సుమిత్, పామర్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జ్వరం కాటుకు వ్యక్తి మృతి



**ఆళ్లపల్లి, అక్టోబర్ 3 (మనం న్యూస్):** జ్వరాల కాటుకు ఏజెన్సీ ప్రాంతంలలో మృతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయి. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన కండే లాలు పాపమ్మ దంపతుల మూడవ కుమారుడు కండె శ్రీకాంత్ 28 అనే వ్యక్తి జ్వరంతో గత ఐదు రోజులుగా బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు, అక్కడ రెండు రోజులపాటు వైద్యం అందించిన వైద్యులు పరీక్షలు నిర్వహించి కామెర్ల వ్యాధి గా నిర్ధారించారు. అనంతరం వ్యాధి తీవ్రత ఎక్కువకావడంతో ఖమ్మం మమత ఆసుపత్రికి తీసుకువెళ్లాగ అక్కడ వైద్యం పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య నాగలక్ష్మి ఇద్దరూ పిల్లలు భాను శ్రీ(5) లక్కీ (3)ఉన్నారు శ్రీకాంత్ మృత్యువాత పడటంతో భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తీరు గ్రామస్తులను కుదిపివేసింది.

## 104 ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు



**పాల్వంచ, అక్టోబర్ 3 (మనం న్యూస్):** 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుండి 104 ఉద్యోగుల రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. 104 వాహనాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకి బీపీ,సుగర్,పరీక్షలు మరియు ఒక్క నేల కు సరిపడా మందులను ఇవ్వడం జరిగింది.ఇలాంటి 104 వాహనాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయటం తో ఆ వాహనాలలో పనిచేస్తున్న ఉద్యోగుల ను పీహెచ్సీ, యూ పి హెచ్ సి, సి బి ఎన్ ఏ ఏ టి, టి హబ్ మరియు ఏరియా ఆస్పత్రి వంటి వాటిలో తాత్కాలికంగా సర్దుబాటు చేసి నేటికీ 22 నెలలు గడుస్తున్నా104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించా లేదు.అదే విధంగా వేతనల లో కూడా చాలా వ్యత్యాసం ఉంది.104 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించా కుండా వెట్టి చాకిరి తో పని చేపిస్తున్నరు.అదేవిధంగా ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి,ట్రెజరీ ద్వారా నేరుగా 104 ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## నేడు పలు గ్రామాల్లో సిసి రోడ్ల ప్రారంభోత్సవం : జెడ్పీటిసి





**బూర్గంపహాడ్, అక్టోబర్ 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణ సాగర్గ్రామ పంచాయతీ లో ఉదయం 08.00 గం, లకు ముసలమడుగు గ్రామం లో ఉదయం 09.00 గం,లకులక్ష్మిపురం గ్రామం లో ఉదయం 10.00 గం లకునకిరిపేట గ్రామం లో ఉదయం 11.30 గం లకుటేకుల చెరువు గ్రామం లో టేకుల చెరువు ఉదయం 11.00 గం, లకు ప్రారంభోత్సవం ఉందని జెడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామాకమిటి అధ్యక్షులు, వార్డు మెంబర్లు, మండల నాయకులు,అనుబంధ సంఘ నాయకులు, యూత్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు హాజరు కావాలని ఆమె కోరారు. 12 గంటలకు బూర్గంపహాడ్ ఆఫీస్ లో క్రీడాకారులకు కెసిర్ క్రీడా సామాగ్రి పంపిణి చేయనున్నట్లు తెలిపారు.

# భూపేష్ నగర్ వాస్తవ్యుల ధర్నా

### ఓసీ విస్తరణ పనులలో తమను చేర్చుకోవాలని వినతి



**ఇల్లందు అక్టోబర్ 03 (మనం న్యూస్):** ఇల్లందు భూపేష్ నగర్ వాస్తవ్యుడు చందావత్ రమేష్ బాబు విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు తాసిల్దార్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఇల్లందు మండల పరిధిలోని విజయలక్ష్మి నగర్. తిలక్ నగర్ గ్రామపంచాయతీలో సింగరేణి యాజమాన్యం తీస్తున్నా ఓసీ స్థానిక ప్రజలకు కొంత మట్టుకు మాత్రమే ఓసి పరిధిలో ఉందని మిగతావి తీసుకోవట్లేదని ప్రజలకు సింగరేణి అధికారులు చెప్తున్నారని దీనితో తమకు తవ్ర అన్యాయం జరుగుతుంది అని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం పై స్థానికులు స్థానిక ఎమ్మార్వో ను కలసి మాట్లాడుతూ విజయలక్ష్మి నగర్ పంచాయతీ పరిధిలోని (భూపష్ నగర్) 8, 9, 10 వార్డు లోని ప్రజలు తమకు ఓసి గురించి సమాచారం లేదని కేవలం తమ ప్రాంతంలోని కొన్ని ఇల్లులు మాత్రమే ఓసి పరిధిలో వస్తాయి అని అధికారులు అంటున్నా విషయం పై మొన్నా భూపేష్ నగర్ లో సర్వే అధికారులను అడ్డుకొని, నిన్న సింగరేణి సింగరేణి ఏరియా జిఎం గారికి వినతిపత్రం ఇచ్చుము అని, తమకు నాయ్యం చేయాలి అని ఏమ్మెల్యే కు కూడా వినతిపత్రం అందించారు, తమ సమస్యలను పరిష్కరించాలని తీస్తే ఓసి అన్ని ప్రాంతాలు తీయాలని లేదంటే తనని ముట్టుకోవద్దు అని వారు ఎమ్మార్వోను కోరారు, తాము 80 సంవత్సరాల పై నుండి ఇక్కడ స్థిర నివాసులమై ఉంటున్నాము, మా తాతలు, తండ్రులు ఇక్కడ సింగరేణి సంస్థలో పని చేస్తూ జీవనం సాగించారు, మాకు కూత వేటు దూరంలోనే 24 ఏరియా అండర్ గ్రౌండ్ మైనింగ్ జరిగింది ఈ అండర్ గ్రౌండ్ మైన్ 2009లో మూతబడింది సింగరేణి సంస్థ దాదాపు 20 సంవత్సరాలు పై నుండి ఈ ప్రాంతంను పూర్తిగా విస్మరించింది ముఖ్యంగా శానిటైజర్ చేయలేదు , రోడ్లు వేయకుండా పూర్తిగా వదిలేసింది, అలాగే హెల్త్ క్యాంపులో నిర్వహించడం లేదు, ఇప్పుడు మీ ప్రాంతనికి ఇవన్నీ చేస్తామని అంటున్నారు కాని ఓసి కి అతి దగ్గరగా ఉండి రేపు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంతాన్ని కూడా ప్రాజెక్ట్ డిసార్డర్ ఫ్యామిలీస్ లో చేర్చి మా గ్రామంలో ఆదుకోవాల్సిందిగా అటు ప్రభుత్వం వారిని ఇటు సింగరేణి యాజమాన్యం ను కోరుకోవడం జరుగుతుంది పూసపల్లి ఓసి కోసం తీసిన ట్రాంచ్ మా గ్రామం అయినా భూపేష్ నగర్ కు 60మీటర్ల దగ్గరలో ఉంది ... ఈ ప్రాంతాల్లో నివాసం ఉంటున్నా చాలామంది ప్రజల కుటుంబ సభ్యులు సింగరేణి సంస్థలో పని చేసిన వారే, కాని సింగరేణి సంస్థ చాలా కాలం నుండి ఈ ప్రాంతాలను పూర్తిగా విస్మరించింది శానిటేషన్ విభాగాన్ని పూర్తిగా తొలగించేసింది, అదేవిధంగా రోడ్లనువేయకుండాఉంచేసింది...ఈ సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రారంభం కోసం అటు రాష్ట్ర ప్రభుత్వానికి ఇటు పర్యావరణ వారి అనుమతుల కోసం సింగరేణి సంస్థ అక్కడక్క రోడ్లు వేసి పర్మిషన్ కోసం ప్రయత్నం చేస్తుంది,ఇప్పటికే తిలక్ నగర్ గ్రామపంచాయతీలో 21లో లాంగ్ వార్ గోతులు పడ్డాయి అలాగే గ్యాస్ లికేజీ ద్వారా మేకలు, కుక్కలు కూడా చనిపోయాయి ఈ రెండు విషయాలను సింగరేణి సంస్థ దృష్టికి తీసికిలిన పంటించుకోలేదు,ఓపెన్ కాస్ట్ ద్వారా ఇక్కడ చెరువు లు కూడా నీరు ఉండకుండా చెరువులు ఎండిపోయే ప్రమాదం ఉన్నది మంచినీటి బావులు చేతి బోర్లు కూడా నీరు అడుగంటే ప్రమాదం ఉన్నది, అదేవిధంగా ఇక్కడ పర్యావరణ కాలుష్య సమస్యలతో ప్రజల పై తవ్ర అనారోగ్యం సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉంది ఓపెన్ కాస్ట్ వల్ల ఇక్కడ నిర్మించుకున్న ఇల్లులు కూలిపోయే ప్రమాదం కూడా ఉందిఇక్కడున్న చాలా ఇల్లులను స్థానికులు సొంతంగా కట్టుకొని నివాసం ఉంటూ గ్రామపంచాయతీలకు పనులు చెల్లిస్తూ ఉన్నారు ఈ ఓ సి బ్లాస్టింగ్ ద్వారా ఈ ఇల్లులు కూలిపోయే అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంతాలను కూడా ఎఫెక్టెడ్ గా ప్రాజెక్ట్ ఏఫిక్టెడ్ ఫ్యామిలీ గా పి ఏ ఎఫ్ కాకుండా ప్రాజెక్ట్ డిజాస్టర్ ఫ్యామిలీస్ గా పిడిఎఫ్ మాకు సింగరేణి సంస్థ పరంగా వచ్చే సదుపాయాలన్నీ ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాము ఎమ్మార్వో మాట్లాడుతూ సింగరేణి అధికారులతో మాట్లాడి ఒక స్పష్టత తీసుకుని చెప్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు చాందావత్ రమేష్ బాబు, విజయ్, వంశీ, అజయ్, శ్రీను, రత్నాకర్,చిన్న,సతీష్ ,వసంత, రమ్య, లక్ష్మి, కైక, సరిత, దివ్య, విజయ,హుసేన్ బి,అమృతమ్మ,అశోక్, సురేష్, రాందాస్, ,తదితరులు పాల్గొన్నారు......

## మైనార్టీలను మోసగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం



**భద్రాచలం, అక్టోబర్ 3 (మనం న్యూస్ ):** భద్రాచలం కౌసర్ మస్జిద్ సదర్ అబ్దుల్లా వారి కుమారులు ఆలీ పాషా బ్రదర్స్ అని పిలవబడే భద్రాచలం సివిల్ కాంట్రాక్టర్ ఆలీ పాషా, షేక్ మస్తాన్ ఆహ్వానం మేరకు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య వారి నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్,భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్ తదితర మైనార్టీ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని,కలిబొల్లి మాటలతో పదేళ్ల కాలయాపన చేస్తూ మైనార్టీలను మోసం చేస్తూ వచ్చారు అని ఎమ్మెల్యే వీరయ్య విమర్శించారు .రెండు మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్న తరుణంలో మైనార్టీ బందు కేసీఆర్,తోఫా లక్ష రూపాయలు ఇస్తామని ఎంతమందికి ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల ఓట్ బ్యాంకు ఉన్న మైనార్టీలకు ఎంతమందికి న్యాయం చేశారు.ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 90,000 నుంచి 1,10,000 వరకు ఉన్న జిల్లావ్యాప్తంగా మైనార్టీలకు 124 మందికి మైనార్టీ బందు కేసీఆర్ తోఫా ఇచ్చి చెయ్యి ఎత్తేశారు అని విమర్శించారు.మైనార్టీ బందు అడిగే వాళ్లకు రెండవ విడతలో ఇస్తాం అని కల్లిబోల్లి మాటలు చెప్పుకుంటూ వస్తున్నారు. ఎవరు వారి మాటలు నమ్మకండి. బిజెపి తో బిఆర్ఎస్ లోపాకారి ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని మైనార్టీలు గమనించవలసిన అవసరం ఉన్నది. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించినట్టుగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించేటటువంటి బాధ్యత కాంగ్రెస్ పార్టీ దె అని అన్నారు.

## కెసిఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా షేక్ నయీమ్



**అశ్వాపురం, అక్టోబరు 03 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అభిమాని షేక్ నయీమ్కి మరో పెద్ద బాధ్యత అప్పగించారు. అశ్వాపురం మండలం అదే గ్రామపంచాయతీకి చెందిన షేక్ నయీమ్ బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు.. వారి పనిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర కెసిఆర్ సేవాదళ్ వారు షేక్ నయీమ్ని 'కెసిఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి'గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన పనిని గుర్తించి తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను తనపై పెట్టిన కెసిఆర్ సేవాదళ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారీ మెజార్టీతో రెడ్యానాయక్ గెలుపు ఖాయం...

–3వ సారి వచ్చేది కూడా బిఆర్‌యస్ ప్రభుత్వమే..
–దంతాలపల్లి ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి



**దంతాలపల్లి, అక్టోబర్03(మనం న్యూస్) :** రాబోవు ఎన్నికల్లో 3వ సారి కూడా బి ఆర్ యస్ భారీ మెజారిటీ తో గెలువ బోతుందని దంతాలపల్లి మండల ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లా రెడ్డి అన్నారు. దంతాలపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బి ఆర్ యస్ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, బీసీ బంధు,మైనారిటీ బంధు,రైతు బంధు రైతు బీమా,రైతు రుణమాఫీ,24 గంటల విద్యుత్ అనేక సంక్షేమ పతకాలు బి ఆర్ యస్ ను,కెసిఆర్ ను 3వ సారి భారీ మెజార్టీ తో గెలుపిస్తాయిని అన్నారు,- డోర్నకల్ లో రెడ్యానాయక్ గెలుపుకు దంతాలపల్లి మండలం భారీ మెజార్టీ ఇవ్వాలి... డోర్నకల్ నియోజ కవర్గం లో డి యస్ రెడ్యానాయక్ గెలుపుకు తిరుగులేదని అన్నారు, ఆయన చేసిన అభివృద్ధి పనులు ప్రతి గ్రామ గ్రామన తారు రోడ్లు,అంతర్గత రోడ్లు,సిసి రోడ్లు,త్రాగునీరు సాగునీరు ఎన్నో అబివృద్ది కార్యక్రమాలు చేశారని అన్నారు,ఎన్ని పార్టీ లు ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు ఏకాభిప్రాయంతో డి యస్ రెడ్యానాయక్ గెలిపించడం ఖాయం అని అన్నారు,ఆయన అధిక మెజార్టీ తో గెలిపుకు మరిపెడ సభ సాక్ష్యం అని అన్నారు,ఈ సారా జరిగే ఎన్నికల్లో దంతాలపల్లి మండల ప్రజలు రెడ్యాకు భారీ మెజార్టీ ఇవకాబోతున్నారని తెలియజేసారు,మన శాసన సభ్యులు ఎవరికి ఏ ఆపద వచ్చినా తన సొంత గ్రామంలో ఉంటు ప్రజలకు సేవలు అందించే గొప్ప నాయకుడు రెడ్యానాయక్ అని అన్నారు,ప్రజలు గ్రామ గ్రామన ఆయనకు బ్రహమ్మ రథం పడుతుంన్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి,బి ఆర్ యస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు,నాయకులు సోమేశ్,ఉమేష్,సురేష్,నాగేష్, పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి ఆశిష్ మిశ్రా పై చర్యలు తీసుకోవాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**కురవి, అక్టోబర్ 03 (మనం న్యూస్):** లఖింపూర్ కేరిలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు మరణానికి కారణమైన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి ఆశిష్ కుమార్ మిశ్రాపై చట్టరిత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ కే యం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నల్లపు సుధాకర్ మాట్లాడుతూ దేశంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి రైతులకు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, దేశంలోని రైతులను అన్ని విధాలుగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కే మల్సూర్, సిఐటియుమండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య, చల్లగొలి మల్లయ్య, కొండ బత్తుల వెంకన్న ,బొజ్జ శ్రీను ,పాశం వెంకన్న, గంధసిరి పద్మ ,నిమ్మ శెట్టి యశోద ,భానోత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్పుల పవన్

**–బిఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు**

**దంతాలపల్లి, అక్టోబర్03 (మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎర్పుల పవన్ ని నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్పుల పవన్ ను నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్పీ నూతన మండల అధ్యక్షులు ఎర్పుల పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా నియమించినందుకు నా నియమానికి సహాయ,సహకారాలు అందించిన పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నేను అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ నిర్మాణంకోసం నా వంతు కృషి చేస్తానని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలి



**కురవి, అక్టోబర్03 (మనం న్యూస్):**

ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటనను విజయవంతం చేయాలని నేడు అన్ని గ్రామాల్లో కార్యకర్తలను సన్నద్ధం బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య కోరారు. కురవి మండలం జగ్యా తండాలో కార్యకర్తలతో కలిసి బి టి రోడ్డు శంకుస్థాపన ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాముునాయక్, మాజీ ఎంపీపీ గుడిబోయిన రాంచంద్రయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకట్యా నాయక్,నాయకులు శంకర్, రవి,వీరభద్రం,హామ్య,సురేష్,భావుసింగ్,నాయకుల ం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ప్రధానోపాధ్యాయులకు స్వాగతం పలికిన పిఆర్టియు సభ్యులు



**పెద్దవంగర, అక్టోబర్ 3(మనం న్యూస్):** ఎన్నో రోజులుగా ఖాళీగా ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్థానంలో నూతనంగా మండలానికి విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పిఆర్టియు మండల అధ్యక్షులు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మంగళవారం రోజున మండలంలోని ఖాళీగా ఉన్న పెద్దవంగర జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ప్రధానోపాధ్యా యులుగా భూదారపు శ్రీనివాస్, అవుతాపురం జెడ్ పి హెచ్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పినగాని. కళాధర్, వడ్డేకొత్తపల్లి జెడ్ పి హెచ్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా శేషవల్లి, బొమ్మకల్లు జెడ్ పి హెచ్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా లీలా శోభారాణి, చిట్యాల జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులుగా ఎర్రోజు విజయ్ కుమార్ నియమితులైన సందర్భంగా వారందరినీ వారి వారి పాఠశాలలో పచ్చ పెన్నును చేతికి అందించి శాలువాతో పిఆర్టియు తరపున సత్కరించి స్వాగతం తెలిపారు, ఈ సందర్భంగా పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై పిఆర్టియు చేసిన నిర్విరామ పోరాట ఫలితమే బదిలీలు, పదోన్నతులను చేపట్టారని, ఎనలేని కృషి పిఆర్టియు చేసిందని, మునుముందు కూడా పలు సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్, రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, జిల్లా బాధ్యులు సురేష్ కుమార్, అంజయ్య, యాకూబ్ పాషా, ఎన్నికల బాధ్యులు రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ తోనే నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి



**కురవి, అక్టోబర్ 03 (మనం న్యూస్):**

ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని,ప్రతి ఊరికి,తండాకు సీసీ రోడ్లు వేసిన ఘనత రెడ్యానాయక్ ది అని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్, బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. కురవి మండలం నేరడ గ్రామపంచాయతీ. ఎస్ సి కాలనీలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరు అయిన 10 లక్షల సీసీ రోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మల్లెపాక మధు,మండల నాయకులు నీలం నాగరాజు,వార్డ్ మెంబర్స్ మట్టి ఉపేందర్,కోలా మల్లేష్,మదురి యాకన్న,మాజీ సర్పంచ్ చొక్కయ్య,మాజీ ఉప సర్పంచ్ ఇద్దమ్మ,గ్రామ యూత్ అధ్యక్షుడు జక్కుల రమేష్,నాయకులు ఉప్పలయ్య,నరేష్,మహేష్,సాగర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

**తొర్రూరు అక్టోబర్ 02( మనం న్యూస్):** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని తొర్రూరు డీఎం పరిమళ తెలిపారు.తొర్రూరు నుంచి తిరుమలగిరి జనగామ బైపాస్ ద్వారా ఉప్పల్ వెళ్లే రెండు సూపర్ లగ్జరీ బస్సులను మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ప్రారంభించారు.




డీఎం మాట్లాడుతూ....ప్రయాణికులుయ భద్రత, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలని కోరారు. తొర్రూరు నుండి ఉదయం 3.20, 9.30. 11.00, సాయంత్రం 4.40 గంటలకు బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. తిరిగి ఉప్పల్ నుండి ఉదయం 4.00, 7.10, మధ్యాహ్నం1.20, 2.50 గంటలకు జనగాం బైపాస్ ద్వారా తిరుమలగిరి నుండి నేరుగా తొర్రూరు చేరుకుంటాయని తెలిపారు. తొర్రూరు నుండి 2 గంటల 40 నిమిషాల్లో ఉప్పల్ చేరుకుంటుందని తెలిపారు. ఈ సదావకాశాన్ని తొర్రూరు మండల వాసులు, తిరుమలగిరి, దేవరుప్పుల మండల ప్రజలు కూడా సద్వినియం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత , ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు

## బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్రుల పవన్

**దంతాలపల్లి అక్టోబర్03 (మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎర్రుల పవన్ ని నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో భాగంగా దంతాలపల్లి మండల అధ్యక్షులుగా ఎర్రుల పవన్ ను నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్పీ నూతన మండల అధ్యక్షులు ఎర్రుల పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో



నన్ను బిఎస్పీ దంతాలపల్లి మండల అధ్యక్షులుగా నియమించినందుకు నా నియమానికి సహాయ,సహకారాలు అందించిన పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నేను అందరికీ అందుబాటులో ఉంటూ పార్టీ నిర్మాణంకోసం నా వంతు కృషి చేస్తానని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

## మధ్యంతర భృతి ని ఇరవై శాతం ఇవ్వాలి

### ,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్

**తొర్రూర్, అక్టోబర్03 (మనం న్యూస్):** తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశం లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ..,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ,




ఉపాధ్యాయుల కు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటు ఐదు శాతం మధ్యంతర భృతి ని ప్రకటించడం శోచనీయ మని,కనీసం ఇరవై శాతం మధ్యంతర భృతి ని ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని కోరారు.పెండింగ్ లో ఉన్నటు వంటి మూడు డిఏ లు మొత్తం కలిపి 10.92 శాతం వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భం గా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు జివిలికపల్లి నరహరి,తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు అరుణ్,కుమార్, ఉపాధ్యాయులు ,ఎల్లేష్, భాస్కర్,శ్రీనివాస్, ఉపేందర్, ఖాదర్, విజయ్, కుమార్, మల్లేశం, శ్రీశైలం, నరేష్,రాజేశ్వరి,రజిత,భాగ్యలక్ష్మి,తదితరులు,పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ గా కొమురాజు జగదీష్

**గార్ల అక్టోబర్ 3 (మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ గా కొమురాజు జగదీశ్వర్ నియమిస్తూ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ మంగళవారం నియామక పత్రాన్ని జారీ చేసింది. తెలంగాణ ఉద్యమకారులను ఐక్యపరుస్తూ ఉద్యమకారుల గొంతుకగా పనిచేయాలని నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ గా ప్రకటించేందుకు కృషి చేసిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి ఖమ్మం



జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.వి.కృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగన్న యాదవ్ గార్ల మండల ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలిపారు ఉద్యమకారుల డిమాండ్స్ నెరవేర్చడానికి ముందుండి పోరాడుతానని తెలిపారు.

# ఓటర్ల జాబితా పటిష్టంగా రూపొందించారు...

## సంతృప్తి వ్యక్తం చేసిన అబ్జర్వర్ బాల మాయ దేవి

**మహబూబాబాద్, అక్టోబర్ 3(మనం ప్రతినిధి):–** ఓటర్ల జాబితాను పటిష్టంగా రూపొందించడంలో సిబ్బంది చూపిన ఆసక్తిని స్వయంగా తెలుసుకొని ఓటర్ల జాబితా అబ్జర్వర్ బాల మాయాదేవి అభినందించారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయ దేవి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన ఎన్నికల అధికారులు పి పి టి ని ప్రజెంట్ చేశారు.ఈనెల నాలుగో తేదీన ఓటర్ల జాబితాను పబ్లిష్ చేయనున్నందున జాబితా రూపకల్పనను కలెక్టర్ ఓటర్ల జాబితా పరిశీలకులకు వివరించి చెప్పారు.2018లో 4,12,896 ఓటర్లు నమోదు కాగా 4,59,919 ఓటర్లు నమోదు అయినట్లు కలెక్టర్ తెలియజేశారు.వర్ధంతి సంవత్సరాల ఓటర్లు 15,803 కు గాను 3.43% నమోదైనట్లు చెప్పారు అదేవిధంగా 80 సంవత్సరాల పైబడిన వాళ్ళ 6544 ఓటర్లకు గాను ఒకటి పాయింట్ 43% గా నమోదయినట్లు చెప్పారు.ఓటరు గుర్తింపు కార్డులు 1,14,968 ఉండగా 25, 450 పంపిణీ చేశామని 93 వేల కార్డ్స్ ల లో 47 వేలు ప్రింట్ అయినట్లు తెలిపారు మిగతావి ఒక వారంలో ప్రింట్ చేయించడం జరుగుతుందన్నారు.జిల్లాలో 773 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని డోర్నకల్ నియోజకవర్గం 256 పోలింగ్ స్టేషన్లు కాగా



మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయన్నారు మిగతా పోలింగ్ స్టేషన్లు మూడు నియోజకవర్గం లలోని 6 మండలాల్లో ఉన్నట్లు తెలియజేశారు.స్వీప్ కార్యక్రమాలను చేపట్టి యువత ఓటర్ల నమోదును 4489 నుండి 15 వేల 803 ఓటర్లకు పెంచామని వివరించడంతో ఓటర్ల జాబితా పరిశీలకులు ఎన్నికల సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డీవోలు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు ఎలక్షన్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బలిదానాలతో తెలంగాణా ఏర్పడింది...

## –ఉద్యమ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి : –బిజెపి టికెట్ ఆశావాహుడు నెహ్రూనాయక్

**దంతాలపల్లి, అక్టోబర్ 3 (మనం న్యూస్) :** ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ బిడ్డని, తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక ఉద్యమాల్లో వీరోచితంగా పోరాటం చేశానని,బిజెపి పార్టీ తరపున టికెట్టు ఆశిస్తున్నాను ఆశీర్వదించమని ఆశావహ అభ్యర్థి డాక్టర్ లునావత్ నెహ్రూ నాయక్ అన్నారు. మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నానని నాలాంటి తెలంగాణ ఉద్యమకారుడికి ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ బిడ్డకు టికెట్ ఇస్తే ఖచ్చితంగా రెడ్యా నాయక్ ని ఓడించి డోర్నకల్ గడ్డమీద బీజేపీ జెండాను ఎగరవేస్తానని అన్నారు.ఆనాడు ఉద్యమంలో లాటిలను,తూటాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి పోరాటం చేసిన,చెంచలిగూడ చర్లపల్లి జైలు గోడలను ముద్దాడిన తెలంగాణ బిడ్డను, తెలంగాణ ఆకాంక్షను చాటి చెప్పిన పోరు బిడ్డను కాబట్టి ఆశీర్వదించమని కోరుతున్నానని అన్నారు.ఆరోజు ఏ ఆకాంక్షల కోసమైతే తెలంగాణ ఏర్పాటు అయిందో నీళ్లు,నిధులు,నియామకాలు అలాగే 1200 మంది బలిదానాల మీద కేసీఆర్ గద్దెనెక్కి తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ ఉద్యమకారులను, కళాకారులను సబ్బండ వర్గాలను నిండా ముంచి,బార్లు,బీర్లు, అప్పుల తెలంగాణగా




మార్చిండని,తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని లేకపోతే తల నరుకుంటానని నన్ను రాళ్లతో కొట్టమని తెలంగాణ ప్రజలు నమ్మించి గొంతు కోసి మోసం చేసిండని, ముఖ్యమంత్రి,మంత్రి,ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే పదవులను తన కుటుంబ సభ్యులకు ఇచ్చి తెలంగాణలో కుటుంబ పాలన నడిపిస్తున్నాడని, తెలంగాణ సమాజం ఇప్పటికైనా కళ్ళు తెరిచి కెసిఆర్ ని గద్దె దించితేనే మన బతుకులు బాగుపడతాయని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను బిఆర్ఎస్ పార్టీని గద్దే దించేది బిజెపి పార్టీ మాత్రమే కాబట్టి తెలంగాణ ప్రజానీకం ఇప్పటికైనా ఆలోచించి బిజెపి పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సారెడ్డి రానిరెడ్డి, అల్లం సాయికుమార్, బాలాజీ నాయక్,దాసరి సోమన్న,గణేష్, రాజ్ కుమార్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడల్లో మైనార్టీ విద్యార్థుల ప్రభంజనం

**తొర్రూరు, అక్టోబర్ 03( మనం న్యూస్):** సెప్టెంబర్ 28 నుండి 30 వరకు వరంగల్ లోని రంగసాయిపేట మైనార్టీ గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి జోన్ స్పోర్ట్స్ లో తొర్రూరు మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు విజయం



సాధించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపల్ వనజ తెలిపారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో తమ పాఠశాల నుండి 75 మంది క్రీడాకారులు పాల్గొని విజయం సాధించి ఛాంపియన్షిప్ కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవిద్య, జీనత కౌసర, కళాశాల కోఆర్డినేటర్ స్నేహలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాలకుర్తిలో జనసేన పార్టీ జెండా ఎగరేస్తాం...

### నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నగేష్

**తొర్రూర్ అక్టోబర్ 3( మనం న్యూస్):** పాలకుర్తి నియోజక వర్గం లో జనసేన పార్టీ జెండా ఎగర వేస్తామని, అక్టోబర్ 5వ తారీఖు నుండి అన్ని గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు



చేపట్టడం జరుగుతుందని జనసేన పార్టీ నుండి బరిలో దిగనున్న యువకుడు, విద్యావంతుడు 'యువకలాం' స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ జనసేన పార్టీ పాలకుర్తి యోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ తెలిపారు. పవన్ కళ్యాణ్ భావాలను ప్రతి గడపకు తీసుకువెళ్లాలని తెలిపారు.